తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

బుధవారం
3 ఏప్రిల్ 2024

పేజీలు : 08



Follow :

# ఎండలు మండే



- రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- భానుడి భగభగతో తల్లడిల్లుతున్న ప్రజలు
- ఉదయం 9 గంటల నుంచే వాతావరణంలో వేడి
- పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ

### చల్లటి పానీయాలకు భలే గిరాకి

ఎండలు మండుతుండటంతో ప్రజలు చల్లటి పానీయా ల వైపు చూస్తున్నారు. కూల్ డ్రింక్‌లతో పాటు చెరుకు రసం, పుచ్చకాయలు, ఐస్ క్రీం, మజ్జిగ, లస్సీ వంటివి అధికంగా తీసుకుంటున్నారు. చల్లటి పానీయాలకు ధరలు కూడా మండుతున్నాయి. కూలర్లు కూడా పెద్దఎత్తున విక్రయాలు జరుగుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు కూలర్లు వాడుతుండగా కాస్త ఆర్థికంగా ఉన్నవారు ఏసీలను వినియోగిస్తున్నారు.

### ఎండలతో అప్రమత్తంగా ఉండాలి: విఠల్‌బాబు, ఎండీ జనరల్ ఫిజిషియన్

ఎండలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వీలైనంత మేరకు ఉదయం సాయంత్రం వేళల్లో పను లు చూసుకోవాలి. అవసరమైతేనే బయటకు వెళ్లా లి. బయటకు వెళ్లేవారు గొడుగుతో పాటు టోపీని ధరించాలి. వీలైనంత మేరకు వదులుగా ఉన్న దుస్తులతో పాటు కాటన్ దుస్తులు ధరించాలి. జీన్స్‌తో పాటు పాలిస్టర్ వంటి దుస్తులను సాధ్యమైనంత వరకు వేసవిలో దూరంగా ఉంచాలి.

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (జనం సాక్షి) :**

వారంరోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే అనేక చోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటిపోగా, వాతావరణశాఖ హెచ్చరికలు మరింత భయపెడు తున్నాయి. ఏపీ, తెలంగాణలో సూర్యుడి విశ్వరూపంతో .. పలు ప్రాంతాలకు ఎల్లో అలెర్ట్ జారీ.. ఇళ్ల నుంచి బయటికి రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని ఐఎండీ అంచనా వేసింది. మరి ఏప్రిల్ మొదటి రోజునే ఇలా ఉంటే ముమ్ముందు పరిస్థితి ఎలాగుంటుందన్న ఆందోళన కలుగు తోంది. ఇదే ఇప్పుడు తీవ్ర భయాందోళనలు రేపుతోంది. ఎందుకంటే ఏప్రిల్, మే రెండు నెలలు తీవ్రంగా ఉండనున్నాయి. తెలుగు రాష్ట్రా లకు వాతావరణశాఖ డేంజర్ వార్నింగ్ ఇచ్చింది. రోజు రోజుకీ తెలుగు రాష్ట్రాల్లో భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం ఏడు గంటలకే చెంప చెళ్లుమ నిపిస్తూ 8 గంటలకల్లా చుక్కలు చూపిస్తు న్నాడు. సెగలు కక్కుతోన్న సూరీడు, పది గంటల కు నడినెత్తిన మంట పెట్టినట్టు పొగలు సెగలు మిగితా 2లో



జిల్లాలో ఎండల తీవ్రతకు ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచి ఎండలు అధికంగా నమోదవుతున్నాయి. ఈ నెలలో ఎండలు ఇంకా అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మరో మూడు నెలలపాటు అంటే జూన్ మొదటి వారం వరకు ఎండలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి. ఏప్రిల్, మే మాసంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. జిల్లాలో అప్పుడే 36 డిగ్రీలకు పైగా పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

కష్టాల్లో ఉన్న రైతులను

# ఆదుకోవాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఆడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**మహేశ్వరం, ఏప్రిల్ 2 (జనం సాక్షి) :**

కష్టాల్లో ఉన్న రైతన్నను ఆదుకోవాలని, ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రైతు భరోసాను అమలు చేయాలని,రెండు లక్షల రైతు ఋణమాఫీ చేయాలనీ డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా ఆడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ,ఇతర ప్రజాప్రతినిధుల బృందం.కరెంట్, నీళ్లు ఇవ్వక పోవడం కాంగ్రెస్ వైఫల్యం అని,ప్రకృతితో వచ్చిన మిగితా 2లో

# గ్యాస్ లీకై...

### బాలుడికి తీవ్ర గాయాలు

- ఎగిరిపడిన ఇంటి రేకులు.. ఆస్తినష్టం
- జ్యోతిరావుకాలనీలో విషాదం



2

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిని

# నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

### పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్, ఏప్రిల్ 2 (జనం సాక్షి) :**

పాలకుల అణచివేత, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి రాజ్యాధికా రాన్ని సాధించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మిక విభాగం ఆధ్వర్యంలో మంగళవారం గాంధీభవన్లో నిర్వహించిన సమావేశానికి మధుయాష్కి గౌడ్ , ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , కల్లుగీత కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజుగౌడ్, జై గౌడ సంగం జాతీయ అధ్యక్షుడు



వట్టికూటి రామారావుగౌడ్ హాజరై పాపన్నగౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ గారు మాట్లాడుతూ... మొగలుల పాలనలో ప్రజలపై అధిక పన్నులు, దోపిడీలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాధారణ మిగితా 2లో

# దైవభక్తిలోనే ముక్తి మార్గం

- ఆలయాల నిర్మాణంతో గ్రామాలలో శాంతి
- కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



2

# ఎండలు మండే



రేపుతున్నాడు. వారం రోజులుగా ఏపీ, తెలంగాణలో ఎక్కడచూసినా ఇదే పరిస్థితి. పలు ప్రాంతాల్లో ఉదయం 11గంటలకే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయంటే సూర్యుడి విశ్వరూపం ఏ రేంజ్‌లో ఉందో అర్థంచేసుకోవచ్చు. ఒకవైపు ఎండలు దంచికొడుతుంటే, ఇంకోవైపు వడగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పైగా రాబోయే మూడు రోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా ఉంటాయంటూ వాతావరణశాఖ హెచ్చరించింది. అప్రమత్తంగా ఉండాలంటూ తెలంగాణలో 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో 37 మండలాలకు వార్నింగ్ ఇచ్చింది. అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని ఐఎండీ చెబుతోంది. ఉష్ణోగ్రతలకు తోడు, వడగాల్పులు కూడా ఊహించని స్థాయిలో ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరిస్తోంది ఇప్పుడున్న ఉష్ణోగ్రతలు శాంపిల్స్ మాత్రమేనని, ముందుముందు ఇంకా పెరుగుతాయంటోంది. ఏప్రిల్ సెకండ్ వీక్ తర్వాత నిప్పుల కుంపటేనని హెచ్చరిస్తోంది. రాత్రుళ్లు సైతం గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హెచ్చరిస్తోంది వాతావరణశాఖ. అందుకే అత్యవసరమైతే తప్ప, మధ్యాహ్నం ఇళ్ల నుంచి బయటికి రావొద్దని చెబుతోంది. తెలుగు రాష్ట్రాల్లో భానుడు ఉగ్రరూపం దాలుస్తున్నాడు. సాధారణం కంటే 3 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వేసవి ప్రారంభంలోనే ఇలా ఉంటే ఇక రానున్న రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రిపూట కూడా ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఇరు రాష్ట్రాల్లో వడగాల్పులు ప్రభావం ఉంటుందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఏపీలో మంగళవారం 37 మండలాల్లో వడగాల్పుల ముప్పు అధికంగా ఉంటుందని వెల్లడించారు. అటు, తెలంగాణలోని 15 జిల్లాల్లో వడగాల్పుల ముప్పు ఎక్కువగా ఉంటుందని ఐఎండీ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్ నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లాలకు అధికారులు అలర్ట్ జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరం అయితే తప్ప పగటిపూట బయటకు రావొద్దని హెచ్చరిస్తున్నారు. తెలంగాణలో సగటున 40 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. రాబోయే 5 రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే ఛాన్స్ ఉందని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ బయటకు వచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచినీరు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని.. ఎక్కువగా కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి తాగాలని చెబుతున్నారు. డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.

# శంషాబాద్‌లో బిజెపి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం



**శంషాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** 400 సీట్లే లక్ష్యంగా బిజెపి అధిష్టానం ఆదేశాలు మెరకు ఢిల్లీ నుంచి గల్లీ దాకా నాయకులు ,కార్యకర్తలు సైనికుల పనిచేయాలన్నారు. మంగళవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని మధుర నగర్ ,ఆర్బినర్ కాలనీలో జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ్మ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలను ఉత్తేజపరుస్తూనే ప్రజలను, మహిళలను, యువతను బిజెపికి ఓటు వేయాలని చేవెళ్ళ సీటును నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలంటూ ప్రచారం చేశారు. వంద రోజులు గడిచిన రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ, మహిళలకు ప్రతి నెల 2500 పింఛను ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏమైందంటూ ప్రశ్నించారు. ఇలాంటి బూటపు కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీలను చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు నమ్మరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ను గెలిపిస్తే రాష్ట్రం తిరోగమనములో ప్రయాణిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ దేశభద్రత కోసం మన భవిష్యత్తు కోసం, మన పిల్లల భవిష్యత్తు కోసం, నరేంద్ర మోడీ ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టిఆర్ఎస్కు ,కాంగ్రెస్కు ఓట్లు వేస్తే బూడిదలో వేసిన పన్నీరు అవుతుందన్నారు. ఇంటింటి ప్రచారంలో ప్రజల నుండి విశేష ఆదరణ రావడంతో ఉత్సాహంగా ఇంటింటికి తిరిగి కార్యకర్తలు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ నగర్ కాన్ టెస్టింగ్ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ,మణికొండ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాజేంద్రనగర్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బిజెపి ఉపాధ్యక్షులు నందకిషోర్, దేవేందర్, కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి ,వంశీ యాదవ్ జితేందర్ పాల్గొన్నారు.

## నూతన దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న క్యాతం అశోక్ యాదవ్

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (జనం సాక్షి)**



గండిపేట మండలం నార్సింగి గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభన కార్యక్రమం ఆలయ ధర్మకర్తలు క్యాతం సత్యనారాయణ యాదవ్,నెలపల్లి బుచ్చి రెడ్డి, కొల్లూరు సత్యనారాయణ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో ప్రారంభం మవుతున్న దేవాలయంకి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గండిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యాతం అశోక్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఏప్రిల్ 4 వరకు వేద పండితుల మంత్రోచ్ఛారణలతో హోమాలు, కళ్యాణ వెంకటేశ్వర స్వామి ప్రాణ ప్రతిష్ట విగ్రహ పూజా కార్యక్రమాలు జరుగునని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వినోద్, మహేందర్ గౌడ్, సాయిరాం, రాజీవ్ గాంధీ, శివ, వంశీ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 (జనంసాక్షి):** ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా లిమ్స్ ఆసుపత్రి సహకారంతో మండల పరిధిలోని చింతలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరానికి ప్రజల వద్ద నుంచి అనూహ్యామైన స్పందన లభించగా.. సాధారణ జబ్బులకు దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన ఉచిత మందులను అందజేశారని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఆసుపత్రి వైద్యులు ఎండి డాక్టర్ విశ్వనాథ్ పలువురికి గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారని పరీక్షల నిర్ధారణ మేరకు ఉచిత మందుల పంపిణీతోపాటు ఆరోగ్య సలహాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ అధ్యక్షులు ఎంజే వినోద్, శాఖ కార్యదర్శి గోపిక శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బుగ్గరాములు, డివైఎఫ్ఐ అధ్యక్షులు రూపేందర్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు వంశీ, వికాస్ ఇక్కడ నాయకులతో పాటు వైద్య బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దైవభక్తిలోనే ముక్తి మార్గం

**తలకొండపల్లి ఏప్రిల్ 2(జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో నూతనంగా శివ సీతారాముల ఆలయాన్ని నిర్మించి దేవతామూర్తుల విగ్రహాలను ప్రతిష్టించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే సీతారాముల దర్శనం చేసుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానవులకు మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు భక్తి భావనతోనే ముక్తి మార్గం లభిస్తుందన్నారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారంగా 10 వేలు విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మాజీ వైస్ ఎంపీపీ సువర్ణ జనార్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ నరోత్తం రెడ్డి,మాజీ వార్డు మెంబర్ బాల కుమార్ గౌడ్,గట్టు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

కల్లుగీత కార్మికుడైన పాపన్న గౌడ్ తిరుగుబాటు ప్రారంభించాడన్నారు. తన ఒక్కడితో ప్రారంభమైన తిరుగుబాటుతో వేలాదిమందిని తన సైన్యంగా మార్చుకొని.. ఆ కాలంలోనే భువనగిరి కోట, గోల్కొండ కోటలను స్వాధీనం చేసుకున్న గొప్ప వీరుడు పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. సమాజంలో సామాన్యులు అణిచి వేతలకు , దౌర్జన్యాలకు గురైనప్పుడు.. ఏదో ఒక రోజు ప్రజా బలంతో తిరుగుబాటు తప్పదనేది పాపన్న జీవిత చరిత్ర సాక్ష్యం అన్నారు. నాయకత్వం వహించి ప్రజల తరఫున నిలబడి పోరాడితే అధికారం తప్పకుండా దక్కుతుందన్నారు. పాపన్న జీవిత చరిత్ర చాలా కాలం మరుగున పడిపోయిందని.. ఆయన జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తి నేటి యువతరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలి

కరువు కాదని,కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు అని ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రైతులకు డిసెంబర్ 9 న రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి ఏప్రిల్ 9 వస్తున్న చేయలేదని,రైతు బంధును పెంచి,రైతు భరోసా గా ఇస్తామని చెప్పి పాత ఎకరాకు 5 వేలు కూడా ఇంకా పూర్తి స్థాయిలో ఇవ్వలేదని, విమర్శించారు.

ధాన్యం క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని చెప్పిన విధంగా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని కేసీఆర్ పిలుపు మేరకు రైతుల సమస్యల పరిష్కారానికి నిరసన దీక్షలు,ఆందోళన కార్యక్ర మాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపుడి గాంధీ, ప్రకాష్ గౌడ్, యాదయ్య,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ,జడ్పీటీసీ జంగారెడ్డి పాల్గొన్నారు.

## గ్యాస్ లీకై... బాలుడికి తీవ్ర గాయాలు



**జవహర్ నగర్, ఏప్రిల్ 2, జనం సాక్షి :** గ్యాస్ లీకై బాలుడికి తీవ్ర గాయాలపాలైన ఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జ్యోతిరావుకాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... జవహర్ నగర్ జ్యోతిరావు కాలనీలో మల్లేష్, భార్య కవిత, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసముంటున్నారు. భార్య కిరాణా దుకాణం నిర్వహిస్తుండగా, భర్త కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. మంగళవారం ఉదయం భార్యభర్తలు పనులకు వెళ్ళగా.... పిల్లలు పాఠశాలకు వెళ్ళారు. మధ్యాహ్నం స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన పిల్లల్లో చిన్నకుమారుడు బన్సి ( 7 ) ఇంట్లోకి వెళ్ళి లైట్ వేశాడు. ఇంట్లో గ్యాస్ అప్పటికికే లీక్ అయి ఉండగా... ఈ క్రమంలో లైట్ వేయటంతో గ్యాస్ లీకై ఒక్కసారి మంటలు ఎగిసిపడి బాలుడికి అంటుకున్నాయి. లీకేజీ ధాటికి ఇంటి రేకులు ఎగిరిపడి, గోడలకు బీటలు పడి ఆస్థి నష్టం సంభవించింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా బాలుడిని గాంధీ హాస్పిటల్కు తరలించారు. ఈ విషయమై పోలీస్టేషన్లో సంప్రదించగా ఫిర్యాదు చేయలేదని తెలిపారు.

## గంజాయి మూటను పట్టుకున్న మొయినాబాద్ పోలీసులు.



**మొయినాబాద్, ఏప్రిల్ 2,( జనం సాక్షి):** మొయినాబాద్ మండల పరిధిలోని తోల్కట్ట గ్రామం సర్వే నంబర్ 124 లో వ్యవసాయ భూమిలో ఉన్న ఒక రేకుల షెడ్‌లో కిరాయికి ఉంటున్న ఇద్దరు వ్యక్తులు గంజాయితో తయారుచేసిన చాక్లెట్లు సరఫరా చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు మొయినాబాద్ పోలీసు సిబ్బంది అకస్మిక తనికీ చేయగా మరో వ్యక్తికి విక్రయిస్తూ రెడ్‌హ్యాండ్‌గా దొరికారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సౌరబ్ కుమార్ యాదవ్ (20) స్వస్థలం: మొర్కాహి గ్రామము, సహర్సా జిల్లా, బిహార్‌కు చెందిన వ్యక్తి, ముజ్తబా అలీ ఖాన్ ఏ అతర్ అలీ ఖాన్ (25) లంగర్ హౌస్, హైదరాబాద్, మరో ఇద్దరు బిహార్ స్టేట్ కు చెందినవారు దొరికారు. గత సంవత్సరం నుండి తోల్కట్ట గ్రామములో మాణిక్యం వెల్డింగ్ షాప్‌లో వెల్డింగ్ పనిచేసుకుంటూ చనువెల్లి రాంచందర్ రేకుల షెడ్‌లో ఉంటున్నారు. గంజాయి అక్కడినుండి తీసుకొని వచ్చి ఇక్కడ అవసరం ఉన్న వ్యక్తులకు గంజాయి, గంజాయి చాక్లెట్లు అమ్ముతుండగా, మొయినాబాద్ పోలీసు వారు వారిని పట్టుకొని, గంజాయి, చాక్లెట్లు స్వాదీనం చేసుకున్నారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బడుగు బలహీన వర్గాల తురుపుముక్క సర్వాయి పాపన్న

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రాంత ఉద్యమ నేత బడుగు బలహీన వర్గాల తురుపుముక్క...గోల్కొండ చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని మంగళవారం శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. గోల్కొండ సంస్థానాన్ని తన అద్భుత రాజనీతితో ప్రజా రంజకంగా పరిపాలించిన చక్రవర్తిగా పేరున్న సార్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతిని పురస్కరించుకోని శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళి



మియాపూర్ ఆల్విన్ కాలనీ పాపన్న చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహానికి శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం నాయకులు, ప్రతినిధులు, సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. మూడున్నర శతాబ్దాల క్రితమే ఆత్మగౌరవంతో బ్రతికే నిరుపేద బడుగు బలహీన వర్గాలతోపాటు సబ్బండ వర్గాలను ఏకంచేసిన విప్లవ వీరుడు సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. గోల్కొండ కోటను జయించిన చరితార్థుడికి తెలంగాణ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని, ట్యాంక్ బండ్ పై ఆయన భారీ విగ్రహాన్ని ప్రతిష్టించాలని గౌడ సంఘం ప్రతినిధులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఉన్నతంగా స్పందిస్తే...భావితరాలకు సర్దార్ సర్వాయి పాపన్న సాహసాలను, రాజనీతిని, ఉదారతను, ఔన్నత్యాన్ని వివరించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం స్టీరింగ్, మెయిన్, యూత్ కమిటి సభ్యులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి

**శేరిలింగంపల్లి (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులుగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి నియామకపు ఉత్తర్వులను జారీచేశారు. బొల్లంపల్లి విజయ భాస్కర్ రెడ్డి శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని తనకు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా పదవి లభించిన విషయాన్ని వాలి దాసుతో పంచుకుంటూ ఆయన చేతుల మీదుగా విజయ భాస్కర్ రెడ్డి నియామకపు పత్రాన్ని అందుకున్నారు.బొల్లంపల్లి విజయ భాస్కర్ రెడ్డిని వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు



ఎనుముల రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ చల్లా నర్సింహ్మారెడ్డికి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ కు బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం తనవంతు నిర్వహించిన కృషిని గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని విజయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా వాలిదాసు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని, ఎందుకు మంచి సోదాహరణగా బొల్లంపల్లి విజయభాస్కర్ రెడ్డి నియామకాన్ని ఊహించవచ్చు అన్నారు. రానున్న ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి సంపూర్ణ సహకారాన్ని అందించాల్సిందిగా విజయ భాస్కర్ రెడ్డికి సూచించారు.

# విద్యార్థుల అభివృద్ధికి గ్లోబల్ మార్కెట్ ప్లేస్మెంట్

**మొయినాబాద్ (జనంసాక్షి) :** విద్యార్థుల ఉద్యోగాల కోసం గ్లోబల్ మార్కెట్ ప్లేస్లో అత్యుత్తమ అవకాశాలు సంపాదించే విధంగా కేఎల్ విశ్వవిద్యాలయం క్యాంపస్ ముందుకెళ్తుందని కేఎల్ డీమ్డ్ టూబీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పార్థసారథి వర్మ అన్నారు. మండల పరిధిలోని అజీజ్నగర్ సమీపంలో గల కేఎల్ డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో గ్లోబల్ మార్కెట్ ప్లేస్లో అత్యుత్తమ సర్టిఫికెట్లు, అవకాశాలను సంపాదించిన కేఎల్ యూనివర్సిటీ ముందంజలో ఉందని తెలిపారు. కేఎల్ యూనివర్సిటీ బీటెక్ 2024 గ్రాడ్యుయేటింగ్ విద్యార్థులు సాధారణ విజయాలను సాధించారని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డేటా సైన్స్ విభాగాల నుంచి 153



మంది విద్యార్థులు ఏడబ్ల్యుఎస్ క్లౌడ్ ప్రాక్టిషియల్ గ్లోబల్ సర్టిఫికెట్ను విజయవంతంగా పొందడం జరిగిందన్నారు. అదే విధంగా 2025 బ్యాచ్కు చెందిన 87 మంది విద్యార్థులు డిజైన్, వెరిఫికేషన్ గ్లోబల్ సర్టిఫికెట్లను సంపాదించడం జరిగిందన్నారు. అంకిత భావంతో కూడిన అధ్యాపకులతో పాటు కళాశాలలో విద్యా వ్యవస్థను నడుపుతున్న ప్రిన్సిపల్ ఏ.రామకృష్ణా విద్యార్థులు విద్య పరంగా ఎంతో కష్టపడుతూ పరిశ్రమ ఎదుర్కొబోయే భవిష్యత్తు, ఎదగడానికి నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభా స్థల పరిశీలన



**చేవెళ్ల, ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు లక్ష్యంగా ఈ నెల 13న చేవెళ్లలో నిర్వహించే కేసీఆర్ బహిరంగ సభ కోసం మంగళవారం చేవెళ్లలోని ఫరా ఇంజినీరింగ్ కాలేజ్ గ్రౌండ్ ను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో చేవేళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, టి ప్రకాష్ గౌడ్, అరికెపుడి గాంధీ, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పి కార్తిక్ రెడ్డి, కే అనంత రెడ్డి, వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, ఇతర జిల్లా నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సభా స్థలిలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి ముందస్తు ఏర్పాట్లపై ముఖ్య నేతలకు సూచనలు ఇవ్వడం జరిగింది.

# అగ్నిమాపక సంస్థలో ఆపరేటర్‌గా ఉద్యోగం పొందిన యువకునికి అభినందన



**తలకొండపల్లి ఏప్రిల్ 2(జనంసాక్షి) :** యువత లక్ష్యంతో చదివి తను అనుకున్న లక్ష్యాన్ని ఎన్ని అడ్డంకులు వచ్చినా అధిగమించినప్పుడే సాధ్యపడుతుందని దేవుని పడకల్ మాజీ సర్పంచ్ శ్రీశైలం అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామా నివాసి రాష్ట్ర అగ్నిమాపక సంస్థలో ఆపరేటర్ ఉద్యోగానికి ఎంపికైన పేద కుటుంబానికి చెందిన పద్మ పారేశ మనెమ్మల కుమారుడు"పద్మ శంకర్" ను మాజీ సర్పంచ్ శ్రీశైలం,కుటుంబ సభ్యుల సమక్షంలో శంకర్,ను అభినందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద కుటుంబంలో జన్మించిన శంకర్ లక్ష్య సాధనకు పేదరికం అడ్డు కాదని కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి తను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాడని గ్రామ యువత శంకర్,ను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ కుటుంబ సభ్యులు,సోదరుడు యాదయ్య, శ్రీను, శ్రీశైలం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన సుంకిరెడ్డి



**కడ్తాల్ ఏప్రిల్ 02(జనంసాక్షి):**

ఇటీవల కాలంలో కడ్తాల్ మండల కేంద్రము కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తండ్రి అకాల మరణం చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,మంగళవారం ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి,ని వారి కుటుంబ సభ్యులను వారి స్వగృహానికి చేరుకొని పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మల్లేష్ గౌడ్,మండ్లీ రాములు,యువజన కాంగ్రెస్ నాయకులు,అనిల్ గౌడ్,దళపతి గౌడ్,రామచందర్ నాయక్, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

### ఈసీఐఎల్ చౌరస్తాలో పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్టాపనకు భూమిపూజ

**కాప్రా, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** మొఘల్ పాలనకు వ్యతిరేకంగా పోరాడి గోల్కొండ కోటను జయించి ఏలిన దళిత బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి గౌడ్ వర్ధంతి సందర్భంగా గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి వారి ఆధ్వర్యంలో ఈసిఐఎల్ చౌరస్తా లో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం అధ్యక్షులు తాళ్ళ ఆనంద్ గౌడ్ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ.. 300 ల ఏళ్ళ క్రితమే దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన ఏకైక రాజు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఈసిఐఎల్ ప్రాంతంలో పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టాపన కు భూమి పూజ చేయడం సంతోషకరమని, సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, అన్ని పార్టీలు, కుల సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ హాస్టల్ కార్యవర్గ సభ్యులు పండాల శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలని డిమాండ్



చేశారు. ఈసిఐఎల్ రిటైర్డ్ జీఎం శ్రీనివాస్ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షుడు కోళ్ళ ఈశ్వర్ ప్రసాద్ గౌడ్, పనగట్ల చక్రపాణి గౌడ్, బుడంపల్లి రఘుపతి గౌడ్, సందీప్ గౌడ్, బుడంపల్లి వెంకటేష్ గౌడ్, మచ్చ లక్ష్మణ్ గౌడ్, గందమల్ల రాము గౌడ్, దూసరి శ్రీకాంత్ గౌడ్, దూసరి రాఘవేందర్ గౌడ్, దేశం రవీందర్ గౌడ్, బుడంపల్లి సుధీర్ బాబు గౌడ్, మోర్ల ఏడుకొండలు గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అక్రమ భవంతులను.. అడ్డంగా కూల్చివేస్తాం

### కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి



**జవహర్‌నగర్ (జనంసాక్షి) :** అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించిన భవంతులను అడ్డంగా కూల్చివేస్తామని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి హెచ్చరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ అధ్వర్యంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ టీంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాజ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదని, ఎంతటివారివైనా కూల్చివేస్తామని అన్నారు. ఇంటి నిర్మాణదారులు అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఎఫ్‌వో రంజిత్కుమార్ రెడ్డి , ఎస్సై అనిల్ కుమార్ , జూనియర్ అసిస్టెంట్ పాండు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాచారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఇబ్రహీంపట్నం (జనంసాక్షి) :** యాచారం మండల కేంద్రంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి సందీప్, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు జగన్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము ఆరుగాలం శ్రమించి పండించిన పంట విషయంలో దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు చేపట్టాలని ఉన్నారు.

# ఉద్యమ నేత, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు వెంటే నా పయనం

### కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 2 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు కారు దిగి హస్తం గూటికి చేరనున్నట్లు సోషల్ మీడియాలలో జరుగుతున్న ప్రచారం నమ్మవద్దని జగద్గిరి గుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల సోషల్ మీడియా జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉద్యమ నేత, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు వెంటే తన రాజకీయ జీవితం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా శంబిపూర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఉద్యమాల గడ్డ జగద్గిరిగుట్టలో టిఆర్ఎస్ పార్టీకి తిరుగు లేదని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా రాజన్న నాయకత్వంలో పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## కమిటీలు అభివృద్ధికి దోహద పడతాయి



**జవహర్‌నగర్ (జనంసాక్షి) :** కమిటీలు అభివృద్ధికి దోహద పడతాయని, శ్రీ రామాంజనేయ ఆలయ నూతన కమిటీని ఎన్నుకోవడం అభినందనీయమని మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ వికలాంగుల కాలనీలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రామాంజనేయ ఆలయ నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలంతా భక్తిమార్గంలో నడవాలని, రామాంజనేయ స్వామి ప్రజలందరిపై ఉండాలని కోరారు. ఈ మేరకు అధ్యక్షుడిగా సంతోష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బిక్షపతి, ఉపాధ్యక్షులుగా నరేందర్ యాదవ్, పున్నంచారి, ప్రవీన్, జనరల్ సెక్రటరి శంకర్, జాయింట్ సెక్రటరి కృష్ణమచారి, క్యాషియర్ కార్తిక్ రెడ్డి, సభ్యులు రవికుమార్, శంకర్ గౌడ్, చెన్నారెడ్డి, కుర్ర రాజు, శ్రీనివాస్, వెంకటేష్, వేణుగోపాల్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీకి మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

### ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**కాప్రా, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ఈసీఐఎల్ ఏఎస్ రావు నగర్ డాక్టర్ హోమీ జే బాబా కమ్యూనిటీ హాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యంలో ఎన్నికలు -ఓటు హక్కు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల నిఘా వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ వి వి రావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోతె వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా చైతన్యంకోసం పనిచేస్తున్న ప్రతీ ఒక్కరూ గొప్పవారేనన్నారు. అందులో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైనదన్నారు. ప్రజాస్వామ్యానికి మూల మైన స్వేచ్ఛను ముందుకు తీసుకెళ్లేందుకు జర్నలిస్టుల చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. అనంతరం ఉప్పల్



ప్రెస్ క్లబ్ 2024 డైరీని ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి. బాలరాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి. వెంకట్రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డి, సలహాదారులు కొలనుపాక చంద్రమౌళి, ధూపాటి సురేష్, పల్లా మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మాదిరాజు సురేష్ కుమార్, ఏవి శ్రీధర్ రావు, పారేల్లి సాగర్, కోశాధికారి రెడ్డిమల్ల యాదగిరి, సహాయ కార్యదర్శి గారేపల్లి శివాజీ, గుత్తి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ అధ్యక్షునిగా అరవింద్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక



**శంషాబాద్ (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊట్పల్లి 12వ వార్డు కౌన్సిలర్ కొండా ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం బూత్ కమిటీల ఎన్నిక నిర్వహించారు. ఊట్పల్లి 461 బూత్ నూతన అధ్యక్షునిగా జనగం అరవింద్ గౌడ్‌ను కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఉపాధ్యక్షులు తోట్ల రవి ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజును నియమించారు. కార్యక్రమంలో కొండా నరేందర్ గౌడ్, కొండా రామకృష్ణ కొండా క్రాంతి, శ్రీను నాయక్, ప్రదీప్ కుమార్, అరవింద్ గౌడ్ పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆరె మైసమ్మ వద్ద భాజపా పార్లమెంటు ఎన్నికల ప్రచారం ప్రారంభం

### రాజేంద్రనగర్ నియోజకవర్గం అసెంబ్లీ భాజపా నాయకుల ప్రచారం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ అసెంబ్లీ నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం అసెంబ్లీ కన్వీనర్ పి. మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ప్రారంభించారు. మంగళవారం ఉదయం బండ్లగూడ జాగీర్ చౌరస్తా వద్ద ఉన్న ఆరె మైసమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం డప్పు వాయిద్యాల మధ్య జై శ్రీరామ్, జై శ్రీరామ్, జై ఆరే మైసమ్మ తల్లి దీవెనలతో భాజపా విజయం తథ్యం అని నినాదాలు చేశారు. అనంతరం నాయకులు వీధి వ్యాపారులకు, ఇంటింటికి చేవెళ్ల భాజపా అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక



మెజార్టీతో గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, అంజన్ కుమార్ గౌడ్, కో కన్వీనర్ మహాలింగం గౌడ్, కాంటెస్ట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అధ్యక్షులు మహేష్ యాదవ్, బీరప్ప బిక్షపతి యాదవ్, అడిగే జనార్ధన్ , సి. బీరప్ప ,ఎస్. విజయ్ కుమార్, సత్యనారాయణ, నరేందర్, దేవేందర్ సిహెచ్ వెంకటయ్య, నరేష్ యాదవ్, గోపి, కార్పొరేటర్ సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# రూ.3,32,28,280 నగదు సీజ్

**జిల్లాలో ఇప్పటి వరకు తనిఖీల్లో పట్టివేత**
**జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**



**హైదరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** జిల్లాలో వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల ద్వారా గడిచిన 24 గంటల్లో రూ. 3,61,500 నగదు, 49,169 రూపాయల విలువ గల విలువైన వస్తువులను, 179.91 లీటర్ల లిక్కర్‌ను సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. నగదు, ఇతర వస్తువులపై ఆరు పిర్యాదులు రాగా వాటిని పరిశీలించి పరిష్కరించినట్లు, నలుగురిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. 97 లైసెన్స్ గల ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు వివరించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3 కోట్ల 32 లక్షల 28 వేల 280 రూపాయలు నగదు, ఒక కోటి 14 లక్షల 32 వేల 811 రూపాయల విలువ గల ఇతర వస్తువులు పట్టుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. 18,932.74 లీటర్ల మద్యం పట్టుకుని 126 కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామని, 2241 లైసెన్స్ డ్ ఆయుధాలను డిపాజిట్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా 1,13,37,400 రూపాయలు, పోలీస్ శాఖ ద్వారా రూ. 2,06,90,880, ఎస్ ఎస్ టీ బృందాల ద్వారా 12 లక్షల రూపాయల నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

# లారీ ఢీకొని హరి కథల బతుకు ఆగమాయే..

**లారీ ఢీకొని హరికథలు చెప్పే 70 ఏళ్ల వృద్ధుల కాళ్లు విరిగిన వైనం**



**చేవెళ్ల, ఏప్రిల్ 02 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలో లారీ ఢీకొని హరికథలు చెప్పే 70 ఏళ్ల వృద్ధుల కాళ్లు విరిగినఘటన చోటు చేసుకుంది. చేవెళ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...షాబాద్ మండలంలోని ఏర్రోనిగూడ గ్రామానికి చెందిన మొకుటం సోమయ్య 70 సంవత్సరాలు, హరి కథలు చెప్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటిలాగే ఏప్రిల్ 1 సోమవారం సాయంత్రం 6 గంటలకు మొకుటం నర్సింలుతో కలిసి బైక్ నెం టీఎస్ 07జెబి 9013 పై వెళ్ళినారు. మరుసటి రోజు ఏప్రిల్ 2 మంగళవారం ఉదయం 8:40 కి ఇద్దరు చేవెళ్ళనుండి షాబాద్ కు అదే ద్విచక్ర వాహనంపై వస్తుండగా అల్లవాడ గ్రామం సమీపంలో వెజిటేబుల్ నర్సరీ దాటిన తర్వాత వీరి బైకుకు వెనుక నుండి వస్తున్న లారీ నెం కెఎ 56 2285 డ్రైవర్ తన వాహనాన్ని అతివేగంగా, అజాగ్రతగా నడుపుతూ... బైకుకు వెనుక నుండి డి కొట్టడంతో క్రింద పడిపోగా ఇద్దరికీ ఎడమ కాళ్ళకు బలమైన రక్త గాయాలు అయ్యాయి. లారీ డ్రైవర్ వివరాలు పండరి నాథ్ తండ్రి విట్టల్ సింగ్ బీదర్ నివాసి అని పోలీసులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ లక్ష్మారెడ్డి తెలిపారు.

# పోలీసు పేరిట వసూళ్లు

**యువకుడి అరెస్ట్, రిమాండ్**



**శంషాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** పోలీసునని చెప్పి వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్లో మంగళవారం జరిగింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల కు చెందిన రాజ్ కుమార్ అనే యువకుడు గత కొన్ని రోజులుగా నేను పోలీసుని అని వాట్సప్ డిపికి పోలీస్ సింబల్ పెట్టుకొని బైక్ మెకానిక్ షాప్ లో వసూళ్లకు పాల్పడుతున్న యువకుడిని అరెస్ట్ చేసిన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులు. శంషాబాద్ లో ఎమ్మెస్ బైక్ మెకానిక్ షాప్ యాజమాన్యానికి నా బైకును నీ వద్ద రిపేర్ చేయించడంతో బైకు పూర్తిగా చెడిపోయిందని, నీవల్ల కు 15 వేల రూపాయల నష్టం జరిగిందని. నాకు 50,000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. నేను పోలీసు ను నాకు డబ్బు ఇవ్వకపోతే నిన్ను పోలీస్ స్టేషన్ లో వేస్తానని బెదిరించడంతో బైకు షాప్ యాజమాని 2000 రూపాయలు గూగుల్ పే చేసాడని పోలీసులు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి యువకుడ్ని అదుపులోకి తీసుకొని విచారించగా, పూర్తి వివరాలను పోలీసులకు తెలిపారు. ఇదేవిధంగా దాదాపు 30 మంది వ్యక్తులను మోసగించినట్లు తెలిపారు. మహబూబ్నగర్ కర్నూలు కడప తిరుపతి తదితర జిల్లాల్లో ఈ విధంగా మోసాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. ఈ విధంగా మోసాలకు పాల్పడిన యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ప్లాటినమ్ జ్యువెలరీతో ఉగాదిని జరుపుకోండి

**హైదరాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** ఉగాది అంటేనే అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగు పండుగ. హిందూ క్యాలెండర్‌లో ప్రారంభ నెల అయిన చైత్రం మొదటి రోజున జరుపుకుంటారు. ఇది వసంత రుతువు ఆగమనాన్ని సూచిస్తుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక దక్షిణాది రాష్ట్రాలు హిందూ నూతన సంవత్సర ప్రారంభానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. ఇది అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ ప్రత్యేక రోజున దేవాలయాలు, ఇళ్లు, దుకాణాల ద్వారాలను పువ్వులు, మామిడి ఆకులతో అలంకరిస్తారు. ఉగాది ప్రారంభాలకు పర్యాయపదంగా పిలుస్తారు. ఈ సందర్భంగా సమయానుకూలతను ప్రతిబింబించే బహుమతులు ఇస్తూ ఉంటారు. స్వచ్ఛమైన, విలువైన 'ప్లాటినం'ను బహుమతిగా ఇవ్వడం కంటే ఏముంటుంది? ఈ సెంటిమెంట్‌ను తెలియజేయడానికి మంచి మార్గం ఇదే! ఈ అసాధారణమైన లోహం, ఖగోళ మూలాలను కలిగి ఉందని నమ్ముతారు. 95 శాతం అసమానమైన స్వచ్ఛతతో ప్లాటినం ఆభరణాలు ఉగాది పండుగ సమయంలో ఆభరణాలను కొనుగోలు చేయాలనుకునే వారికి లేదా బహుమతిగా ఇవ్వాలనుకునే వారికి ఆదర్శవంతమైన ఎంపిక అవుతుంది. ప్లాటినమ్ మన్నిక శాశ్వతమైన ప్రేమ, నిబద్ధతకు చిహ్నంగా నిలుస్తుంది. సున్నితమైన లాకెట్టు అయినా, సొగసైన ఉంగరం అయినా, అధునాతనమైన బ్రాస్‌లెట్ అయినా ప్లాటినం బహుమతి మీకు బాగా ఇష్టమైన వారిపై శాశ్వతమైన ముద్ర వేయనుంది.



# ఓటు ప్రాధాన్యతపై అధికారుల విస్తృత ప్రచారం

**శంకర్పల్లి ఏప్రిల్ 02 (జనంసాక్షి) :** ఎన్నికల సమయం సందర్భంగా అధికారులు స్వీప్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుండి మార్కెట్ రోడ్డు గుండా ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలను చైతన్యపరిచి ఓటు వేసే విధంగా అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.అనంతరం ఎమ్మార్వో సురేందర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో కులం, మతం, జాతి, ప్రాంతం,వర్గం,భాష, అనే భేదం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, శంకర్పల్లి సిఐ అబీబుల్లాఖాన్, మేనేజర్ అంజన్ కుమార్, ఏపీవో నాగభూషణం,మెప్మా ఆర్ పి ఎస్ గ్రూప్ సభ్యులు, విద్యార్థులు మరియు శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న రంజిత్‌రెడ్డి



**శంషాబాద్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ , చెక్కల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ మంగళవారం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సెక్యులర్ పార్టీగా భారతదేశంలో గత 130 సంవత్సరాల చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి మైనారిటీలు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మరియు కౌన్సిలర్ సంజయ్ యాదవ్, శంషుద్దీన్, బొబ్బిలి కృష్ణయ్య, మైలారం సులోచన, బొబ్బిలి శేఖర్, జహంగీర్ పాషా, నజుముద్దీన్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఘనీ, మహమ్మద్ జావేద్, గోవర్ధన్, యాటకారి సిద్దేశ్వర్ , శ్రీధర్ యాదవ్, మహమ్మద్ అక్రమ్, ఇమ్రాన్ భాయ్, ఇలియాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 2 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని తమ జీవితాలకు, భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేయాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి కార్యాలయం నుండి శానిటేషన్ సిబ్బంది తో వివిధ కాలనీలలో బ్యానర్ తో ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పలు కాలనీలలో విస్తృత ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ రాధారాణి , డిఇఓ,ఎస్ డబ్ల్యుఎం వి. శ్రీనివాసులు , డిపిఎమ్ డి ఆర్ డి ఓ స్వర్ణలత , జిహెచ్ఎంసి సిబ్బంది, శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, జవాన్లు, స్వీపర్లు, కామాటీలు పాల్గొన్నారు.